క్లుప్తంగా

జేసీఎస్ పలాస ఇన్‌చార్జిగా రవి


దువ్వాడ రవి

పలాస: పలాస మండల జేసీఎస్ ఇన్‌చార్జిగా అల్లుకోల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దువ్వాడ రవి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. రవి నియామకంపై పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టి, పార్టీ నాయకులు ఉంగ సాయికృష్ణ, మండల పంచాయతీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొర్ల సంతోష్ అభినందించారు.

ప్రజల చెంతకే వైద్యం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కనిష్క్

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ప్రజల చెంతకే వైద్య సేవలు చేరువవుతున్నాయని వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కనిష్క్ అన్నారు. పెద్దబొడ్డపాడు గ్రామ సచివాలయం పరిధిలోని కొండవూరు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు వైద్యులు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ చక్రధర్, వైద్య, ఆరోగ్య సిబ్బంది యశోద, చిన్నమ్మి, తేజావతి, సంతోషి, కోటేశ్వరి ఉన్నారు.

సెంటర్ లైటింగ్ పనులకు శ్రీకారం

మందస: మేజర్ పంచాయతీ మందసలో సెంటర్ లైటింగ్ పనులను శుక్రవారం నుంచి ప్రారంభించారు. మంత్రి సీదిరి అప్పలరాజు హామీ మేరకు నిధులు మంజూరు కావడంతో పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. సకాలంలో పనులను పూర్తి చేస్తామని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు దువ్వ గౌరమ్మ, సీనియర్ నాయకుడు గిన్ని తిరుపతి రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు సిందిరి జగన్, నాయకులు సీహెచ్ లక్ష్మణమూర్తి, కొండల ఢిల్లేశ్వరరావు, ఐటీడీఏ అధికారి చప్పా తవిటినాయుడు పాల్గొన్నారు.





నేటినుంచి 'జగనన్న సురక్ష'


నందిగాం: సదస్సులో మాట్లాడుతున్న పేరాడ తిలక్


ఇచ్ఛాపురం రూరల్: కొళిగాం సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న డీపీఓ రవికుమార్


టెక్కలి: పెద్దసాన గ్రామంలో సర్వేను పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో రమణమూర్తి, సిబ్బంది

- విజయవంతం చేయాలని అధికారులు, నాయకుల పిలుపు

నందిగాం: రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. నందిగాంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులకు జగనన్న సురక్షపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వచ్చి పథకాల లబ్ధి కోసం అడిగి తెలుసుకుంటున్నారన్నారన్నారు. అలాగే జగనన్నకు చెబుదాం ద్వారా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, ఎంపీడీవో శివప్రసాద్, తహసీల్దారు పద్మావతి, ఈవోపీఆర్డీ రాజారావు, వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, మండల ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగరావు యాదవ్, జేఎస్‌సీ చైర్మన్ జద్యాడ జయరాం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష': సాయిరాజ్

కంచిలి: ప్రజా సమస్యలను శతశాతం పరిష్కరించడానికే జగనన్న సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చారన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలకు కొనసాగింపుగా.. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే , వారికి పథకాలు అందించడంతోపాటు అవసరమైన సర్టిఫికెట్లను అందించే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

అధికారులతో సమావేశం

ఇచ్ఛాపురం రూరల్: శనివారం నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో, కొళిగాం సచివాలయంలో సంబంధిత సిబ్బందితో సమావేశమయ్యారు. అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలని అన్నారు. ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, ఉప తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్‌లు ఉన్నారు.

మూడు బృందాలతో..

మందస: మండలంలో శనివారం నుంచి మూడు బృందాలతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు చెప్పారు. ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్, ఎంసీవోలతో టీం-1, తహసీల్దార్, ఈవోపీఆర్డీ, సీవోలతో టీం-2, హార్టికల్చర్ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఆర్ఐ, సీఓలతో టీం-3 ఏర్పాటు చేశామన్నారు.

ఇంటింటా సర్వే

టెక్కలి: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ హెచ్.వి.రమణమూర్తి సూచించారు. పరశురాంపురం, పెద్దసాన గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక శిబిరాల్లో భాగంగా వివిధ రకాల ధ్రువ పత్రాల మంజూరు విషయమై వివరాలను నమోదు చేశారు.

ప్రజా సమస్యలు పరిష్కారం: డీపీవో

కంచిలి: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ పేర్కొన్నారు. జాడుపూడి, మకరాంపురం సచివాలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వీలైనన్ని ఎక్కువ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ రాంబాబు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కావాల్సిన సర్టిఫికెట్లను పొందవచ్చని డీఎల్‌పీవో అలివేలు మంగమ్మ అన్నారు. ఈదుపురం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకంపై అధికారులు, వలంటీర్లు, జేసీఎస్ కోఆర్డినేటర్లు, గృహ సారథలతో మాట్లాడారు. ఎంపీడీఓ ఎం .ఈశ్వరరావు, సర్పంచ్ నర్తు ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి నీలాపు శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: జగనన్న సురక్ష కార్యక్రమంపై కొత్తపేట, కురుడు, నీలంపేట, మహసాహెబ్‌పేట సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, గృహసారథులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ ఇన్‌చార్జి గెద్దవలస నాగభూషణరావు, సర్పంచులు రాంపాత్రుని సావిత్రి పాల్గొన్నారు.

మందస: బాలిగాం పంచాయతీలో జగనన్న సురక్షపై సర్వే చేపట్టారు. ఇంటింటికీ వెళ్లిన అధికారులు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. పథకాలు అందని, ఆగిన అర్హులకు శనివారం నుంచి నిర్వహించే జగనన్న సురక్షలో సాంకేతిక కారణాలను పరిశీలించి అందజేస్తామన్నారు. ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, ఉద్యానవనశాఖాధికారి సీహెచ్ శంకరదాసు, పంచాయతీ కార్యదర్శి కల్పన తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సేవలు: ఎమ్మెల్సీ రామారావు

కవిటి: ప్రజల వద్దకే సేవలను తీసుకెళ్లేందుకు జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం రూపకల్పన చేసిందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. లండారిపుట్టుగ, సీహెచ్ కపాసుకుద్ధి సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్, మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణారాణి, సర్పంచ్ కె.దమయంతి, భీమసేన్, పి.శ్రీరాములు,ఎంఎల్ఓ బడే అశోక్ పాల్గొన్నారు.

సోంపేట: సుంకిడి, బేసిరామచంద్రాపురం, మాకన్నపురం సచివాలయాల పరిధిలో జగనన్న సురక్షపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. మండల జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, సర్పంచ్‌లు ఎస్.హరీష్, బతకల విశ్వనాథం, ఎంఎల్‌వో సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఇస్కలపాలెం, బెంకిలి పంచాయతీల్లో శనివారం నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ కోరారు.

వజ్రపుకొత్తూరు రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు. ఇందుకోసం రెండు అధికార బృందాలు గ్రామాల్లో పర్యటిస్తాయన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- తర్లిపేట సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకుసాగుతోందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. తర్లిపేట సచివాలయం పరిధిలోని నారాయణపురం, చలమయ్యపేట గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని అధికారులను కోరారు. చలమయ్యపేట పాఠశాలను సందర్శించి హెచ్‌ఎం, విద్యార్థుల నుంచి సమాచారం సేకరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ సంపతి రావు రాఘవరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, రైతు సమాఖ్య జిల్లా సభ్యుడు కవిటి రామరాజు, జేసీఎస్ కన్వీనర్ గెద్దవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, బలగ సూర్యారావు, పూజారి సత్యం, బొనే ఎల్లయ్య, బొడ్డు వెంకటరమణ, కె.కృష్ణారావు, ఎస్.అప్పలస్వామి, బమ్మిడి గణపతి, బెవర ఆనంద, ఎస్.వి.రమణ, బమ్మిడి శ్రీనివాసరావు, తోట సింహాచలం, మెట్టు వాసు, ఎ.సురేష్, ఎంపీటీసీ సభ్యుడ బగాది దివాకర్, చుక్క లోకనాథం ఉన్నారు.

నీటి సరఫరాలో అవాంతరాలెందుకు?


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రజలకు అవసరమయ్యే మంచినీటి సరఫరాలో అవాంతరాలు ఎందుకు ఏర్పడుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నించారు. పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా 4, 5, 6, 11 వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ఆయా వార్డులకు నీటిని సక్రమంగా సరఫరా చేయడంలేదని.. రోజు విడిచి రోజు కుళాయిల ద్వారా నీటిని ఇస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డారు. దీనికి స్పందించిన చైర్‌పర్సన్ రాజలక్ష్మి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. దీనికి మున్సిపల్ అధికారులు సమాధానం చెబుతూ.. కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేసే సమయంలో చాలా ఇళ్ల వద్ద కుళాయికు అక్రమంగా మెటార్లను అమర్చడంతో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. అటువంటి కనెక్షలను గుర్తించి వారిపై చర్యలు తీసుకుని.. నీటిసరఫరాలో అంతరాయం లేకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్ తెలిపారు. 14 అంశాలతో కూడిన అజెండాపై చర్చించి స్వల్ప మార్పులతో సభ్యులు ఆమోదించారు. సమావేశంలో వైస్‌చైర్మన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, పాల్గొన్నారు.

హౌసింగ్ సిబ్బందిపై సభ్యుల ఆగ్రహం

సంతబొమ్మాళి: ఏదో ఒక కారణం చెప్పి బిల్లులు చెల్లించకపోవడంతో గృహ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు అన్నారు. ఇలా అయితే సెలవుపై వెళ్లిపోవాలని హౌసింగ్ ఏఈ నర్సింగరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి పాల్గొన్నారు. గృహ నిర్మాణశాఖపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ జరిగిన అన్ని సమావేశాల్లో హౌసింగ్ బిల్లులు చెల్లించని విషయాన్ని ప్రస్తావించామన్నారు. కార్యాలయానికి రాకపోవడం, కుంటి సాకులు చెప్పి తప్పించుకోవడం తగదని హౌసింగ్ ఏఈ నర్సింగరావును పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు నిలదీశారు. బిల్లులు చెల్లించకపోతే లబ్ధిదారులకు ఏం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దండుగోపాలపురంలో ఇళ్ల స్థలాల కేటాయింపుపై రెవెన్యూ అధికారుల జాప్యంపై సభ్యులు మండిపడ్డారు. కె.లింగూడు, ఎస్‌బీ కొత్తూరు, నరిగిపెంట పాఠశాలకు కొత్త భవనాలు మంజూరు చేయాలని సభ్యులు కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీడీవో ప్రేమలీల, తహసీల్దార్ చలమయ్య ఉన్నారు.

మెట్ల నిర్మాణానికి భూమిపూజ

కంచిలి: గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. పురుషోత్తపురం పంచాయతీ పరిధి ఆర్.గెద్దలపాడు, యు.గెద్దలపాడు గ్రామాల మధ్యలో ఉన్న రాకాసిగెడ్డ చెరువులో ప్రజలు స్నానాలు చేసేందుకు వీలుగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.5 లక్షలతో సిమెంటు మెట్ల నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ చేసి మాట్లాడారు. మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, జేసీఎస్ మండల కన్వీనర్ కె.సురేష్, ఉప సర్పంచ్ వంకల ఉమాపతి, బొగాబెణి సర్పంచ్ గణప సింహాచలం పాల్గొన్నారు.

గిరిజన రైతులకు 150 పని దినాలు

టెక్కలి: గిరిజన ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేస్తున్న ఆర్ఓఎఫ్ఆర్ గిరిజన రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా 150 రోజుల పని దినాలు కల్పిస్తున్నట్లు ఏపీడీ మురళీకృష్ణ వెల్లడించారు. నరసింగపల్లి, ముఖలింగాపురం పంచాయతీ పరిధి ఆర్ఓఎఫ్ఆర్ గిరిజన రైతులతో శుక్రవారం నరసింగపల్లి గ్రామ సచివాలయం వద్ద సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌లు బి.రాకేష్, ఆర్.జయమోహన్, ఏపీఓ బి.హరిప్రసాద్, నాయకులు జె.చంద్రరావు, పంచాయతీ కార్యదర్శులు సింహాచలం, మురళి పాల్గొన్నారు.

కలెక్టర్ స్పందన ఫిర్యాదుపై విచారణ

కవిటి: సహలాలపుట్టుగ సచివాలయం పరిధి చిన్న సహలాలపుట్టుగకు చెందిన ఎం.మోహనరావు జిల్లా కలెక్టర్ స్పందనలో చేసిన ఫిర్యాదుపై టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐవీ రమణ శుక్రవారం విచారణ నిర్వహించారు. ఈ మేరకు స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి ఫిర్యాదుదారు మోహనరావు మంచినీటి సమస్యకు సంబంధించి అందజేసిన ఫిర్యాదుపై ఇరువర్గాల నుంచి అన్ని అంశాలపై విచారణ చేపట్టారు. అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా సమస్యకు పరిష్కారాన్ని చూపారు. దీనిపై ఫిర్యాదుదారుడు సమ్మతిని తెలిపేలా లిఖితపూర్వకంగా అతని ఆమోదాన్ని పొందినట్టు డీఎల్‌పీఓ ఐవీ రమణ తెలిపారు.

ఆస్పత్రి పనుల పరిశీలన

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో రూ.1.85 కోట్లతో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆస్పత్రి పనులను జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. సుమారు 20 గ్రామల ప్రజలకు వైద్య సేవలు అందించే ఆస్పత్రి పనులు శరవేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వీఆర్వో ఉప్పాడ రాజారెడ్డి ఉన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి:సీఐ

టెక్కలి రూరల్: రహదారికి ఇరువైపులా ఉండే వ్యాపారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళి అన్నారు. ఎస్ఐ రామకృష్ణతో కలిసి టెక్కలి ఇందిరాగాంధీ జంక్షన్ నుంచి అంబేడ్కర్ కూడలి వరకు శుక్రవారం నడిచి వెళ్లి ట్రాఫిక్‌ను పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా ఉండే షాపుల వద్ద ద్విచక్ర వాహనాలు, బోర్డులు, సామాన్లు ఉండటాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డులో సగభాగాన్ని సామాన్లతో నింపేస్తే వాహనదారులు ఎలా వెళ్తారని వ్యాపారులను ప్రశ్నించారు.

మున్సిపల్ సమావేశంలో పలు అంశాలపై చర్చ

కాశీబుగ్గ: మున్సిపల్ సమావేశం చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై సభ్యులు మాట్లాడారు. ప్రధానంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో మాజీ ఎంపీ స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాల్ విగ్రహం ఏర్పాటుపై సభ్యులు ప్రస్తావించారు. వైఎస్సార్ సీపీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, కౌన్సిలర్ ఆషారాణిలు మాట్లాడుతూ.. ఖాళీ ప్రదేశంలో రాజగోపాల్ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ.. విగ్రహం ఏర్పాటు విషయం తమకు తెలియదన్నారు. కౌన్సిలర్ గురుటి సూర్యనారాయణ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం పక్కన రాజగోపాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాజగోపాల్ శ్రీకాకుళం ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కౌన్సిలర్ పప్పల ప్రసాద్ కోరారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఇచ్ఛాపురం: యువత చెడు వ్యసనాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ ఆర్.ఈశ్వర చంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బైక్ ప్రమాదాలు, మాదకద్రవ్యాలతో చేకూరే నష్టంపై ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.











